**భారతీయ రిజర్వ్ బ్యాంక్**

www.rbi.org.in

RBI/2015-16/245
IDMD.CDD.No. 1157/14.04.050/2015-16 నవంబర్ 24, 2015

చైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్
అన్ని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు
(గ్రామీణ బ్యాంకులు మినహా)

అయ్యా/అమ్మా,

**సార్వభౌమ పసిడి బాండ్లు 2015-16**

సార్వభౌమ పసిడి బాండ్ల పథకంపై సర్క్యులర్ IDMD.CDD.No.939/ 14.04.050/2015-16, తేదీ అక్టోబర్ 30, 2015, దయచేసి చూడండి.

2. సార్వభౌమ పసిడి బాండ్ల జారీ తేదీ, నవంబర్ 26, 2015 నుంచి నవంబర్ 30, 2015 కు మార్చుటకు నిశ్చయించడమైనది. ఈ సందర్భంగా, నవంబర్ 4. 2015 తేదీన జారీ చేసిన, సర్క్యులర్ IDMD.CDD.No.968/14.04.050/2015-16 లో,
సొమ్ము వసూలు అయిన తేదీనుండి, సెటిల్‌మెంట్ తేదీవరకు (అనగా, చెల్లించిన సొమ్ము వారివద్ద లేని కాలంమేరకు), దరఖాస్తుదారులకు, అమలులో ఉన్న పొదుపుఖాతా వడ్డీరేట్ ప్రకారం, వడ్డీ చెల్లించబడుతుంది అని సూచించబడింది. అయితే, సెటిల్‌మెంట్ తేదీ ఇప్పుడు నవంబర్ 30, 2015 కు మార్చబడింది గనుక, సొమ్ము వసూలు అయిన తేదీ నుంచి, క్రొత్త

సెటిల్‌మెంట్ తేదీ (అనగా నవంబర్ 30, 2015) వరకు, అమలులో ఉన్న పొదుపు ఖాతా వడ్డీ రేట్ ప్రకారం, వడ్డీ చెల్లించబడుతుంది.

3. పై సర్క్యులర్లలో తెలిపిన ఇతర నియమ నిబంధనల లో మార్పు లేదు.

విధేయులు

పి కె పతి

జనరల్ మేనేజర్